# ఈ కథకు సిగ్గేలేదు!

పాలకోడేటి సత్యనారాయణరావు

చందు సోంబాబు

అలంకార్ టాకీసు దగ్గర రిక్షాదిగి చేతి గడియారంలో టైమ్ చూసుకొన్నాను.

ఎనిమిది దాటింది.

పన్నెండున్నరకిగానీ మద్రాసునుంచి హైదరాబాద్‌పోయే రైలురాదు. అంటే సుమారు నాలుగు గంటల పైగా నేను బెజవాడలో కాలక్షేపం చేయాలి.

సిగరెట్ వెలిగించి ఆ సందు మొదట్లో నించున్నాను.

రెండు పెగ్గులు బిగించి చికన్ బిర్యానీ కొట్టడంతో వళ్ళు తిమ్మిరి తిమ్మిరిగా ఉంది. ఇప్పుడు నా మనసూ, మనసులోని కోరికా ఆ సందులో ఉన్నాయి.

మెల్లగా కదిలాను.

కాలవగట్టు పక్కగా అన్నీ గుడిసెలు.

"ఏయ్. ఇదుగో నిన్నే ....అమ్మాయి కావాలా?" ఓ గుడిసె ముందునుంచి ఆహ్వానంతో కూడిన పిలుపు వినబడింది. కానీ నేను తలెత్తి చూడలేదు.

"కొత్తమ్మాయి ఉంది. రా నిన్నే."

"పిలిచేది నిన్నుకాదూ? ఓసారి చూసెళ్ళు"

ఆహ్వానాలని అందుకొంటూ ముందుకు నడుస్తున్నాను. నాకు కొత్త. ఆగి మాట్లాడాలని ఉన్నా మాట్లాడలేకపోతున్నాను.

కాలవగట్టు కెదురుగా ఓ డాబా ఇంటిపైన నా చూపు పడింది. దీపం వెలుగులో తలుపు చాటుగా ఓ మెరుపు మెరిసి మాయమైంది.

"ఏమిటి దిక్కులు చూస్తున్నావు.కావాలా?" ఎవడో పక్కగా వస్తూ అడిగాడు. వాడి దగ్గర గుప్పుమని సారా కంపు కొట్టింది. వాడికి ఏ విధమైన సమాధానం చెప్పలేదు.

మనసులో కోరిక కాలిపోతోంది. గుండె అదురుతోంది. రోడ్డుమీద జనం ఎక్కువగా ఉన్నారు. ప్రతి గుడిసె ముందు, ప్రతి ఇంటి ముందునించి జనాన్ని పిలుస్తున్న వ్యభిచారిణుల గొంతులు వినబడుతున్నాయి.

అంతమంది చూస్తుండగా ఏదో ఒక ఇంట్లోకి వెళ్ళాలంటే నాకు సాధ్యంలా అనిపించలేదు.

రోడ్డు చివరిదాకా పోయి వెనక్కి తిరిగాను. సిగరెట్ కాలుస్తూ నడుస్తున్నాను.

"రోడ్డుమీదనుంచి పచార్లు చేయకపోతే రారాదూ? చిన్నమ్మాయి ఉంది బాగానే ఉంటుంది" పిలిచిందో మనిషి.

మనసు దిటవు చేసుకొని ఓ క్షణం ఆగాను. ఆ మనిషికేసి చూశాను. నల్లగా జీబిరి జుట్టుతో దెయ్యంలా ఉంది. వయసు నలభై పైగా ఉంటుంది. అదో చిన్న గుడిసె ముందు నించునుంది. నాలాంటివాడు అందులోకి దూరడం చాలా కష్టం. అందునా నేను ఆరడుగుల మనిషిని. నేను నించోడానికిగానీ, పడుకోడానికిగానీ ఏ విధంగానూ పనికిరాదు. కాలవ ఒడ్డునే కాలవలోకి ఒరిగిపోతున్నట్టుగా ఉంది ఆ గుడిసె. గొంతు పెగుల్చుకొని

"ఏదీ?" అన్నాను.

"ఉంది. లోపలికి రా" అంది దెయ్యం.

★ ఆ పిల్లని రహస్యంగా ఇంట్లోంచి గదిలోకి తీసుకురావాలి. ఇంట్లో వాళ్ళకి తెలీకుండా ఏదో బిజినెస్ రహస్యంగా మీలాంటి వాళ్ళతోచేసుకుంటోంది.నలుగురికీ తెలిస్తే ఎలా? చదువుకొంటున్న పిల్లకదా మరి? ఈ కథకు సిగ్గేలేదు. ★

"లోపల ఎవరూ ఉన్నట్టులేరు" అనుమానంగా అడిగాను.

"ఏం, నేను మనిషిని కాదా?" అంది దెయ్యం.

"నువ్వా!" అన్నాను.

"రెండు రూపాయలివ్వు. శుభ్రంగా ఉంటాను" అంది.

"అక్కర్లేదు" అన్నాను.

"ఆరడుగులున్నావే ఎందుకూ ఏడవటానికి. ఆడది పిలుస్తుంటే పోడానికి సిగ్గేయడం లేదూ?" అంది.

దాంతో మాట్లాడిన రెండు మాటల్తో నాలోని కోరిక సహం చచ్చిపోయింది.

"పోనీ రూపాయివ్వు పద" అంది నాచేతిని పట్టి గుంజుతూ.

కంగారుగా నడవబోయాను. నా చేతిలోని సిగరెట్ పెట్టె లాక్కుని పకపక నవ్వుతోంది. దాని పీక పిసికి చంపేసి కాలవలో పడేయాలని పించింది నాకు.

నడుస్తున్నాను నేను. చేతి గడియారంకేసి చూశాను. తొమ్మిది దాటుతోంది.

డాబా ఇంటి ముందు కొచ్చాను. తలుపు చాటుగా నించున్న భామ వయ్యారంగా చూస్తూ నన్ను లోపలకి రమ్మన్నట్టుగా సైగచేసి తప్పుకొంది.

ఆ డాబా పక్కనే చిన్న బడ్డీకొట్టు ఉంది. దానిపైన ఓ అమ్మడు కూర్చొని బేరాలు చేస్తోంది. కొట్టుముందు ఓ నలుగురైదుగురున్నారు. ఆ ఇబ్బందికి తోడుగా ఇంటిముందు అరుబైట మంచంపైన ఓ ముసలిది కూర్చొనుంది. ఎవడో బాగా తాగి దానితో ఏదో తెగ వాదిస్తున్నాడు. నేను బయలుదేరిన వేళా విశేషం మంచిది కాదనిపించింది.

హైదరాబాద్‌లో ఇలాంటి అవకాశాలు చాలా తక్కువ. అదీకాక నా కిలాంటి విషయాల్లో బొత్తిగా అనుభవంలేదు. పైగా నేనింకా పెళ్ళి కాని కుర్రాడ్ని. వయసుని అదుపులో పెట్టుకోలేక ఆ సందులో అడుగు పెట్టాను. అడుగు లేస్తున్నాను? నాకు తెలీదు, సత్యం చెప్పాడు

"ఎలాగూ బెజవాడ వెళ్తున్నావు కనక ఓసారి అలంకార్ టాకీసు సందులోకి వెళ్ళిరా" అని.

"ఎలాగైనా ఆ డాబాలోకి వెళ్ళాలి" నిశ్చయించుకొన్నాను.

దీపం వెలుగులో క్షణకాలం నా కళ్ళముందు మెరిసి మాయమైన ఆ పిల్ల అందచందాలు నన్ను కట్టేస్తున్నాయి. అలాంటి వాడలో అంత అందమైన పిల్ల దొరుకుతుందని నేను కలలో కూడా అనుకోలేదు.

న్యూ ఇండియా హోటల్‌వరకూ పోయి టీ తాగివస్తే అరగంట గడుస్తుంది. ఈ లోగా ఆ ఇంటి ముందు రద్దీతగ్గితే రావచ్చని ముందుకి కదిలాను.

న్యూ ఇండియా హోటల్లో టీ తాగుతూ కూర్చున్నాను.

—నాకు నీలమణి గుర్తుకొచ్చింది.

నీలా, నేనూ ఒకేచోట పనిచేస్తున్నాము. నీల నాతో చాలా చనువుగా ఉంటుంది. ఇద్దరం కలిసి పార్కులకీ, సినిమాలకీ వెళ్తుంటాము. ఆఫీసులో నీలా, నేనూ పెళ్ళిచేసుకొంటామని చాలామంది ఓ అభిప్రాయాని కొచ్చేశారు. అఫ్‌కోర్స్ నాకున్న అభిప్రాయం అదేను. అయితే నీలతో ఆ సంగతి నేనెప్పుడూ చెప్పలేదు. నీలకి నేనంటే చాలా ఇష్టం అని నాకు తెలుసు. తన మాటలవలన, చేతలవలన నాకు తెలుసు 'నీల నన్ను ప్రేమిస్తూంది.'

లంచవర్లో కలిసి టిఫిన్, కాఫీ తీసుకోడం, సాయంత్రం అయిదు తర్వాత కలిసి కోఠీ వరకూ వెళ్ళి కామత్‌లోనో, తాజ్‌లోనో కాఫీ తాగి ఏ సినిమాకో, పార్కుకో వెళ్ళి కబుర్లు చెప్పుకోడం మాకు అలవాటు. ఎవరో ఏదో అనుకొంటారని నీల భయపడదు. చేసే పనిని నిర్భయంగా చేయాలంటుంది. నీల వ్యక్తిత్వం అంటే పడిఛస్తుంది. తను మాటపడదు. ఒకళ్ళని లెక్కచేయదు. స్వతహాగా నేను చిలిపివాడిని. అడపాదడపా నేను ఏదన్నా చిలిపి పని చేయబోతే చిరునవ్వుతోనే వారిస్తుంది. ఓసారి

సినిమా హాల్లో చొరవచేసి నీలని ముద్దుపెట్టుకొన్నాను.

"పిచ్చి వేషాలువేస్తే నేను వెళ్ళిపోతాను ఏమిటిది?" అంది తీక్షణంగా.

చేసిందేమిటో తెలిసీ ఏమిటని అడిగితే ఏం చెప్పగలను? అయినా నేను చేసింది తప్పని నాకు తెలుసు. కానీ నాలో అహంభావం అడ్డు రాగా నీలమణికేసి అదోలా చూసి సినిమా హాల్లోంచి బయటి కొచ్చేసాను. ఆ తర్వాత రెండ్రోజులు నేను నీలతో మాట్లాడలేదు. తనని కలవలేదు. నాలుగోరోజు తనే కబురుచేసింది.

లంచవర్లో వెళ్ళాను.


రౌడీ. తర్వాత నీ ఇష్టం" అంది.

"నీలమణితో వీడికి స్నేహం అవుతుంది. పాపం ఆ పిల్లకేమో ఓ రౌడీ తమ్ముడున్నాడు. అంచేత వీడ్ని వీడు రక్షించుకోవాలి కాబట్టి కనీసం ఆరడుగుల శరీరం అయినా వీడికుండాలనే దేవుడు నాకింత పర్సనాలిటీ నిచ్చాడు" అన్నాను.

"చాల్లే బడాయి నీ కిష్టమని పులిహోర తెచ్చాను, ముందు దీని సంగతేదో చూడు" అంది రెండు ప్లేట్లలో సర్దుతూ.

కాఫీ తాగుతుండగా అడిగింది.

"ఊరెళుతున్నావటగా?"



"ఏం, మొహాన్ని చాటేశావు?" అడిగింది.

నేను మాట్లాడలేదు.

"తప్పు చేయడం దేనికి మొహం చాటేయడం దేనికి?" అంది.

"అది తప్పుగా నేననుకోలేదు. నా హక్కుగా భావించాను" అన్నాను.

నీల నా కళ్ళలోకి అదోలా చూస్తూ నవ్వేసింది.

"అయితే నువ్వేం చేసినా తప్పు మాత్రం కాదంటావు" అంది.

"అవును."

"నీకు తెలీదేమో, మా తమ్ముడు పెద్ద

"అవును."

"తిరిగి రాక ఎప్పుడో?"

"ఎప్పుడు రమ్మంటే అప్పుడే వస్తాను."

"అసలెందుకు వెళ్తున్నట్టు!"

"పెళ్ళి చూపులకి" అన్నాను కొంటెగా.

"నీమొహం నిన్నే ఆడపిల్ల చేసుకోదు".

"ఏఁ నేను అందంగా ఉండనా?" అన్నాను.

"అలాని అన్లేదే?"

"మరి?"

"మరో ఆడపిల్ల నిన్ను చేరడానికి ప్రయ

త్ని స్తే నీలమణి ఊరుకొంటుందా?"

"ఏం చేస్తుందేమిటి?" అన్నాను.

"నా సంగతి నీకు తెలీదు. యు ఆర్ ఆల్ రెడీ కన్ఫెస్డు ఇన్ మై హార్ట్" అంది.

నేను తేలిగ్గా ఊపిరి పీల్చుకొన్నాను.

"విడుదల అయ్యే అవకాశం లేదా?" అన్నాను.

"లేదు" అంది మనోహరంగా నవ్వేస్తూ.

నీలమణి మనసు నాకు తెలిసింది. నాకు అదిచాలు. నా ఆలోచనలు నా సర్వస్వమూ అన్నీ తనే అని నాకు తెలుసు.

చేతిలో సిగరెట్ చురుక్కుమంది. తిరిగీ లోకంలో పడ్డాను.

టీ తాగి బయటికొచ్చాను.

అయిదు నిముషాల్లో సందు చేరుకొన్నాను. ఆ డాబా ఇంటిముందు నుంచి మనుషులు ఇంకా పోలేదు. ధైర్యంచేసి లోపలికి వెళ్ళవచ్చు. కానీ నేను ఊరికి కొత్త. మనసులో సంకోచంగా వుంది. నా ప్రయత్నం సాగదనిపించి నిరుత్సాహ పడ్డాను.

అంతలో ఓ రిక్షావాడు నా పక్కగా వచ్చి

"వస్తారా?" అడిగాడు.

"ఎక్కడికి?" అన్నాను.

"మీ రెక్కండి" అన్నాడు నవ్వుతూ.

నేను మాట్లాడకుండా రిక్షా ఎక్కేశాను. రిక్షా కదిలింది. కొంతదూరం పోయాక "ఎక్కడికి తీసుకెళ్తున్నావు" అని అడిగాను.

రిక్షా రోడ్డు పక్కగా మసకచీకట్లో ఆపాడు వాడు.

"హనుమాన్ పేటలో వుంది ఇల్లు. అమ్మాయి చదువుకుంటోంది. ఇంగ్లీషుకూడా మాట్లాడుతుంది" చెప్పాడు వాడు.

"ఎంత కావాలి?"

"యాభై తీసుకొంటుంది"

"సరే, పద" అన్నాను.

రిక్షా కదిలింది.

"ఏ ఊరు మనది?" అడిగాడు వాడు.

"హైదరాబాదు"

"ఈ ఊరికి కొత్తని అనుకొన్నాను లెండి" అన్నాడు.

"ఎలా అనుకొన్నావు?"

"సందు మొదట్లో తారట్లాడుతుంటే అనుకొన్నాను. అయినా ఆ ఇళ్ళల్లోకి వెళ్ళక పోవడం మంచిదయింది."

"ఏం?" వాడినించి వివరాలు తెలుసుకోవాలని అడిగాను.

"అవన్నీ గుడిసేటి ముండలు. ఒట్టి రౌడీ మేళం బాబూ. మీలాంటోళ్ళు దొరికితే నిలువు దోపిడీ చేసేస్తారు. ఎదురు తిరిగితే నాలుగు తన్ని కాలవలోకి తోసేస్తారు."

వాడు చెప్పే మాటలు వింటుంటే నాగుండె దడదడలాడింది. అయినా దిటవుగా కూర్చొని అన్నాను.

"ఆఁ. వాళ్ళమొహం. నన్నేం చేయలేరులే"

"మీకు పెళ్ళికాలేదా బాబూ?"

"లేదు" చెప్పాను.

"ఆ సందులో లంజలదగ్గరన్నీ రోగాలే. రెండు మూడు రూపాయలేకదా అని కక్కుర్తి పడితే రెండోరోజే డాక్టరు దగ్గరికి ఛావాలి."

రిక్షావాడికి చాలా అనుభవం వుందన్న సంగతి అర్థం అయింది నాకు.

"ఇంకా ఎంతదూరం?" అడిగాను.

"అదే సందు" అంటూ రిక్షా హనుమాన్ పేట దగ్గర పాతబ్రిడ్జి దగ్గర ఆపాడు. నేను సిగరెట్ ముట్టించి రిక్షా దిగాను.

"మీ రిక్కడే వుండండి" అని నన్ను సందు మొదట్లో నించోబెట్టి వాడు సందులోకి వెళ్ళాడు.

నేను టైం చూసుకొన్నాను. పది దాటుతోంది. ఓ పక్క విసుగూ, మరోపక్క ఆడదాని పొందుకోసం తహతహా. సిగరెట్ పొగని దట్టంగా పీలుస్తూ నించున్నాను ఎదురుచూస్తూ.

పది నిముషాల తర్వాత వాడు మరో మనిషితో కలిసి వచ్చాడు.

"వస్తాదు వచ్చాడు సార్" అన్నాడు రిక్షా వాడు.

రిక్షావాడితో పాటు కలిసి వచ్చినవాడి పేరు వస్తాదు అని గ్రహించాను.

వస్తాదు నాకేసి ఎగాదిగా చూశాడు. లాల్చీ

పైజామా, మెళ్ళో స్కార్ఫ్ వుంది. చూడగానే బ్రోకర్‌గాడు అని తెలుస్తోంది.

"తెల్లవార్లు వుంటావా, గంట వుంటావా?" అడిగాడు.

"గంటకూడా అవసరం లేదు. అరగంట చాలు" అన్నాను మెల్లగా.

"సరే. డబ్బివ్వు" అన్నాడు.

"ఎంత?"

"యాభై తెల్లార్లు అయితే వంద" అన్నాడు.

నేను రిక్షావాడికేసి చూశాను. వాడు ఇవ్వమన్నట్లుగా చూశాడు.

పర్సుతీసి అయిదు పది కాగితాలు లెక్కపెట్టి వాడి చేతిలో పెట్టాను.

"ఇక్కడే వుండు. దాన్ని గదిలోకి తీసుకొచ్చి పిలుస్తాను" అని వెళ్ళాడు.

"ఓ సిగరెట్ పడేయండి" అన్నాడు రిక్షావాడు. సిగరెట్ తీసి ఇచ్చాను. అది ముట్టించి పాత గుడ్డతో రిక్షాని తుడవడంలో మునిగిపోయాడు వాడు.

మరో పది నిముషాలు గడిచినై. వస్తాదు రాలేదు.

"ఏమ్, వాడేడి?" అసహనంగా అడిగాను.

"ఆ పిల్లని రహస్యంగా ఇంట్లోంచి గదిలోకి తీసుకురావాలి. ఇంట్లో వాళ్ళకి తెలీకుండా ఏదో బిజినెస్ రహస్యంగా మీలాంటి వాళ్ళతో చేసుకుంటోంది. నలుగురికీ తెలిస్తే ఎలా?" అన్నాడు రిక్షావాడు. నా పక్కకి వచ్చి సందులోకి తొంగిచూసి

"అదుగో పిలుస్తున్నాడు వెళ్ళండి" అన్నాడు.

నేను కదలబోతుంటే

"మరి నాకు డబ్బియ్యలేదండీ" అన్నాడు.

"త్వరగానే వచ్చేస్తాను. లాడ్జికెళ్ళి అక్కడ్నుంచి స్టేషన్‌కెళదాం" అన్నాడు.

వాడు "సరే" అన్నాను.

నేను సందులోకి నడిచాను.

సందు చీకటిగా ఉంది. సన్నగా వున్న ఆ


# యువ అక్టోబర్ సంచికలో

1978 చక్రపాణి ప్రథమ అవార్డు పొందిన

శ్రీమతి షీలా శివరామ్ నవల


**'ఆశల ఆరాటంలో...'**

ప్రథమ అవార్డు పొందిన

శ్రీ సి. ఎస్. రావు కథ

**'ప్రశ్న'**

ప్రచురింపబడుతాయి.




మట్టి రోడ్డులో వందగజాలు నడిచాను. ఆ సందు ఎడంవేపుకి తిరిగింది. అక్కడున్న గుడిసెలు వెనకగా కాలువ. వస్తాదు జాడలేదు. మరి కొంచెం జాగ్రత్తగా చూస్తూ నడిచాను.

కానీ వాడు లేడు. ఆ వీధిలో వున్న కుక్క భౌ మని మొరుగుతూ నా పైకి దాడిచేయడానికి రెడీ అవుతోంది. నాకు అనుమానమొచ్చింది. గబగబ వెనక్కి తిరిగి వచ్చాను.

అక్కడ రిక్షావాడుకూడా లేడు.

జరిగిన మోసం నాకు అర్థమైంది. రిక్షావాడు పారిపోయాడు. డబ్బు తీసుకెళ్ళిన వస్తాదుగాడు మాయమైపోయాడు. ఊరు తెలీని నాలాంటి వెర్రివాళ్ళు వస్తే ఈ విధంగా దోపిడీ చేస్తారని గ్రహించాను. నాకు బాధకంటే కోపం ఎక్కువొచ్చింది. కానీ ఓ విధంగా చూస్తే గుడ్డిలో మెల్ల అన్నట్టు వాళ్లు మంచివాళ్ళే అనిపించింది. చేతికి వున్న రెండు ఉంగరాలు, గడియారం, మిగిలిన డబ్బు వదిలేశారు. గబగబ నడవడం మొదలుపెట్టాను.

నాకు నీలమణి గుర్తుకొచ్చింది. నేను చేసిందానికి సిగ్గుపడ్డాను. కాస్తలో తప్పిపోయింది. లేకపోతే నీలకి నేను తీవ్రమయిన ద్రోహం చేసినవాణ్నయిపోయేవాడిని. నీల నా ప్రాణం. నా ఊపిరి. నా సర్వస్వం. చాలా త్వరలోనే నీలతో నా జీవితాన్ని పంచుకోబోతున్నాను. నీల నా మనసులో ఉండటంతో అడుగులు ఉత్సాహంగా పడుతున్నాయి. ఎదురుగా రిక్షా వస్తోంది. నన్నుచూసి వెనక్కి తిప్పాడు. అనుమానంగా చూశాను. వాడు కాదు. నా పక్కగా రిక్షా తీసుకొస్తూ "వస్తారా?" అని అడిగాడు.

ఇది రాత్రుళ్ళు ఈ ఊళ్ళో జరిగే కొత్త రకం వ్యాపారం అన్న విషయాన్ని పూర్తిగా తెలుసుకున్నాను.

"అవసరం లేదు" అంటూ గబగబా అడుగులు వేశాను.

రిక్షావాడు నా వెనకే వస్తున్నాడు. నేను నవ్వుకొంటూ మెయిన్‌రోడ్డెక్కేశాను. □